నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జనగామ

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023

JANAGAON

పేజీలు : 8
PAGES

జాకారం వద్ద కొనసాగుతున్న కల్వర్టు పనులు



- మధ్య పేజీలో

- దామెర నుంచి గట్టమ్మ వరకు 'సాగు'తున్న రోడ్డు పనులు
- సమీపిస్తున్న మేడారం జాతర.. ఇంకా 68 రోజుల గడువే
- 2024 జాతరకు అడ్డంకిగా మారనున్న రవాణా
- పనులు పూర్తి కాకుంటే భక్తులకు ఇబ్బందులే
- పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న అధికారులు

నత్తనడకన ఎన్‌హెచ్ విస్తరణ పనులు

# మహాజాతరకు పూర్తయ్యేనా?

మేడారం మహాజాతర 2024 సమయం తరుముకొస్తోంది. మరో 68 రోజుల్లో ఉత్సవం ప్రారంభం కానుంది. హైదరాబాద్, హనుమకొండ వైపు నుంచి లక్షలాది మంది భక్తులు జాతీయ రహదారి-163 మీదుగా మేడారం జాతరకు వస్తుంటారు. అయితే దామెర నుంచి గట్టమ్మ ఆలయం వరకు విస్తరిస్తున్న రోడ్డు పను లు ఈసారి ఉత్సవానికి అడ్డంకిగా మారనున్నాయి. ఏడాది కాలంగా ఎన్‌హెచ్ విస్తరణ పనులు నత్తకు నడక నేర్పేలా కొనసా..గుతున్నాయి. ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టింపు లేకుండా వ్యవహరిస్తుండడంతో ఈ సారి జరిగే జాతరలో భక్తులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం మల్లంపల్లి వరకు పనులు పూర్తికాగా, మధ్యమధ్యలో కల్వర్టుల నిర్మాణాల వద్ద రోడ్డు పనులు చేయకుండా వదిలేస్తున్నారు. దీంతో ప్రయాణికులకు ఈ రహదారి నరకప్రాయంగా మారింది.

*- ములుగు, డిసెంబర్13 (నమస్తేతెలంగాణ)*



మల్లంపల్లి వద్ద గుంతలమయంగా ఎన్‌హెచ్ పనులు



లక్నవరం సరస్సులో రెండో, మూడో వంతెనలు

# పన్నెండు దీవులు మూడు వంతెనలు..

## చూడచక్కని లక్నవరం

- మూడు దీవులకు వెళ్లేలా ఏర్పాట్లు
- మంత్రముగ్ధులను చేస్తున్న సరస్సు
- ప్రత్యేక ఆకర్షణగా బోటు షికారు, బ్యాటరీ బండ్లు
- నూతన హంగులతో కాటేజీలు
- అడవిలో పర్యాటకుల రద్దీ
- ప్రతి వారం 10 వేల మంది సందర్శకుల రాక

మధ్య పేజీలో

చుట్టూ ఎత్తయిన కొండలు.. మధ్యలో నీటిలో ఎగిసిపడే అలలు.. 12 దీవులు.. 3 వేలాడే వంతెనలతో లక్నవరం సరస్సు ప్రకృతి అందాలతో పర్యాటకులను కట్టిపడేస్తోంది. తాజాగా ఇక్కడ మూడో వేలాడే వంతెనను ఏర్పాటు చేయగా, మూడు దీవుల వరకు వెళ్లేందుకు మార్గం సుగమమైంది. ఇవి విదేశాల్లోని దీవుల్లాగా అబ్బురపరుస్తున్నాయి. దేశవిదేశీయులు బోట్లలో, వంతెనలపై నడుస్తూ లక్నవరం అందాలను తిలకిస్తూ మంత్రముగ్ధులవుతున్నారు. సరస్సులోని వేలాడే వంతెనలు, ద్వీపాలు నిత్యం పర్యాటకులతో కిటకిటలాడుతున్నాయి. ఆదివారాల్లో సుమారు ఐదు నుంచి ఏడు వేల మంది వస్తుండగా, సాధారణ రోజుల్లోనూ రద్దీ ఉంటోంది. వారానికి సగటున 10 వేల మంది సందర్శిస్తుండగా, లక్నవరం వైభవం దేశవ్యాప్తంగా వెలుగొందుతోంది.

*- వరంగల్, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



లక్నవరంలోని రెండో ద్వీపం నుంచి మూడో ద్వీపానికి కొత్తగా నిర్మించిన వేలాడే వంతెన

# సంపత్‌రెడ్డి కుటుంబానికి అండగా ఉంటాం

- పార్టీపరంగా ఆర్థికంగా ఆదుకుంటాం
- ఆయన కుమార్తెకు ఉద్యోగం కల్పిస్తాం
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చారు
- ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- రాజవరంలో దివంగత జడ్పీ చైర్మన్ సంతాప సభ



రాజవరంలోపాగాల సంపత్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే పెద్ది